# చెట్టు చేసిన సంస్కారం

**శ్రీ కొండా భృంగీశ్వరరావు**

లోనొద్ది గ్రామంలో ఉన్న ఫారెస్టు బంగళా ఖాళీగా లేకపోవటంచేత ఆ పక్కనే నానుకొనివున్న అడవిలో క్యాంపు చేయక తప్పిందికాదు. మా ప్యూను రంగయ్య సామానూ సరంజామా అంతా మోయించుకు వెళ్ళి ఒక బూరుగుచెట్టుక్రింద టెంటు వేశాడు. ఆ మహావృక్షాన్నాశ్రయించి నివసిస్తున్న శిఖిరకాల పక్షుల కిలకిలారావాలు బేక్ గ్రౌండుగా పర్క్యూ చేస్తూ ఉంటే ఆటవికులైన మా పార్టీలతో కాలక్షేపం హాయిగా సాగిపోయింది మధ్యాహ్నం పన్నెండు గంటల వరకూను. ఉండి ఉండి రంగయ్య ఒక చేతిలో గువ్వపిట్ట కొరకటాన్ని ఇరికించుకుని వచ్చాడు. రెండవ చేతిలో ఉండేలు బద్ద వ్రేలాడుతూవుంది. సంగతేమిటని అడిగితే ఆ చెట్టుమీద రెండు గువ్వలు వ్రాలాయని, ఉండేలులో ఒక మట్టి ఉండ పెట్టి వేటాడితే అందులో ఒక గువ్వను గ్రహించ గల్గానని చెప్పాడు. ఆ పిట్టను తొడలోనుంచి రక్తం స్రవిస్తూ ఉంది. "ఇద్దరికి సరిపొయ్యేటట్టు ఏ మబ్బు దొంగనైనా కొట్టక ఈ గువ్వపిట్టని పట్టించావేమిటోయ్" అని నవ్వుకొని "అన్నం పెట్టు త్వరగా. కాసేపు పడుకొని లేచి సాయంకాలం తుపాకి పట్టుకొని అలా షికారు చేసి వద్దాం" అని ఆజ్ఞాపించాను. "చిత్తం" అంటూ ఒక అయిదు నిముషాల్లో విస్తరి సిద్ధంచేశాడు రంగయ్య. మా పార్టీలు కానుకగా తెచ్చిచ్చిన అడవిపంది మాంసాన్ని మసాలా దట్టించి ఘాటుగా వండాడు మా ప్యూను. ఘాటుగా భోంచేసి చెట్టుక్రిందనున్న టెంటులో పలి కొయ్య మంచంమీద హోల్డాలు పరిపించి మేను వాల్చాను. నిద్ర పట్టింది. ఒక కల వచ్చింది.

అర మ్రుగ్గిన పండులాంటి ముసలి మనిషి ఒకడు నా ముందు నుంచున్నాడు. నన్ను తదేక దీక్షతో ఆపాదమస్తకం చూస్తూ "వేటాడబోతున్నావా నిద్ర లేచింతర్వాత?" అని ప్రశ్నించాడు. "అవును" అని సమాధాన మిచ్చాను. నిజానికి అతగాడు "వద్దు. వేటాడవద్దు. ఈ వ్యసనం ఇంతటితో విడిచెయ్యి. మేలు కల్గుతుంది. నీకు కాకపోయినా ఈ అరణ్యాలలో సంచరిస్తూ జీవిస్తున్న పక్షిగణాలకు, జంతుజాలానికీన్నీ. అరణ్యాలలో ఎడయాడుతూ సహజ ప్రకృతి శోభకు నిండుగూర్చే ఈ అమాయకపు పక్షి, జంతుజాలాల జోలికి పోకు. నువ్వు ఉద్యోగివి. నీ ఉద్యోగ ధర్మం నిర్వర్తించుకొని ఇంటికి మరలిపో. ఇది నా కోరిక" అని ఊరుకొన్నాడు. నాకు అతను ఆ విధంగా ఎందుకు నన్ను చెప్తున్నాడో, అసలాతని వృత్తాంత మేమిటో తెలుసుకోవాలన్న అభిలాష కల్గింది. "మీరు ఎవరు? మీరు నా కెందుకు వేటాడవద్దని చెప్తున్నారు?" అని అడిగాను. "అయితే విను నాయనా. నా వృత్తాంతం:—నే నొక నిత్య జీవిని. ప్రపంచంలో పుట్టిన తర్వాత చాలా మార్పులు చెందాను. కాని చావలేదు. మనిషిగా వుంటూ మొదట, మృగంగా మారిపోయాను. మృగంగా జీవిస్తూ తరువాత మట్టిలో కలిసిపొయ్యాను. మళ్ళీ మట్టిలోనుంచి మొలకెత్తి ఒక మహా వృక్షాన్నయ్యా! ఇదంతా చాలా విచిత్రంగా జరిగింది. సావధానంగా విను.


ఈ ప్రపంచంలో మొదట మానవుడుగా జన్మించి ఇరవైనాల్గు సంవత్సరాలు జీవించిన తర్వాత ఒకరోజున, మా గంగవరం గ్రామాన్ని ఆనుకొనిఉన్న అడవికి కట్టెపుల్లలు కొట్టటానికి వెళ్ళాను. ఆ రోజుల్లో ప్రతినిత్యం అడవికిపోయి పుల్లలు కొట్టి మోపులు కట్టుకొనివచ్చి మా ఊరికి నాలుగు మైళ్ళ దూరంలో ఉన్న వొమ్మంగి బజారులో అమ్ముకొని దినభత్యం చేసుకొంటూ కుటుంబం పోషించుకోవటం నా పని. మా కుటుంబంలో మా ముసలి తలిదండ్రులూ, ఒక అప్పగారు, ఇంకొక చిన్న తమ్ముడూ ఉన్నాం. మా చిట్టి తమ్ముణ్ణి మా ముసలి తండ్రికి నప్పచెప్పి మా అమ్మ, అప్పగారు కూడా కూలినాలి పనులకు పోతూవుండేవారు. మేం అంతా దినమంతా కష్టపడ్తుండే వాళ్ళం. సరే, అసలు సంగతి కొస్తాను. ఆ రోజున అడవిలో పుల్లలు కొట్టి మోపులు కట్టుకొని కావిడి చేసుకొన్నాను. కాసిని మంచినీళ్లు త్రాగటానికి యేరుదగ్గరకు పోబోయే సరికి బంగారంలాంటి లేడిపిల్ల ఒకటి చెంగుచెంగున గెంతుకుంటూ పోతోంది. కళ్ళకు కన్పించింది. వెంటనే నా స్మృతి భ్రమించింది. బుద్ధి కూడా నశించింది. ఆదినం లేడి మాంసం వొమ్మంగి బజారులో అమ్ముకుంటే ఇంకా కాస్త డబ్బు అధికంగా వస్తుం దనిపించింది పైగా కావల్సినంత మాంసం మా కుటుంబం అంతా కడుపార తినవచ్చు ననిపించింది. భుజాన్ని ఆనించివున్న పుల్లల గొడ్డలిని చేతిలోకి తీసుకొని గురిపెట్టి విసరాను ఆ అమాయకపు లేడిపిల్లమీదికి. కాని ప్రయోజనం కల్గలేదు. వెంటనే నేలమీద బద్ధకంగా పడున్న ఒక కొండరాయిని ఏరి మళ్ళీ విసరాను దాని మీదికి. ఈసారి మాత్రం చాలా ప్రమాదం సంభవించింది. ఎవరికి? లేడికి కాదు. ఆ లేడిని భగవంతుడు కాపాడాడు. నే విసిరిన రాయి మాత్రం గురి తప్పిపోయి ఒక పొదలో ధ్యాననిష్ఠలో ఉన్న ఒక జపధారి నాశ్రయించింది. ఆయన మండిపడ్డాడు. "ఈ రాయి విసిరిన దెవరు?" అని హుంకరించు కొంటూ వచ్చి నన్ను సమీపించాడు. నేను కొయ్యబారిపొయ్యాను. భయంతో గజగజలాడాను. మా ప్రాంతపు టరణ్యాలలో అప్పుడప్పుడు మునులు సంచరిస్తూ ఉంటారని విన్నాను. వారు ఎంతో మందిని కాపాడారూ, మరి ఇంకెంతో మందిని శిక్షించారు కూడాను. "రాయి విసరింది నువ్వా?" ఉరిమాడు ముని.

"చిత్తం" అంటూ చేతులు జోడించాను.

"దేనిని హింసించటానికి విసిరావు?"

"ఒక మంచి లేడిపిల్లను వేటాడబోయాను స్వామీ! నా రోజులు బాగుండక ఆ రాయి గురి తప్పి తమరిని...." అని అంటూండగా నే.

"చాలు, మూర్ఖుడా. వేటాడటానికి నీకు సాధుమృగమే దొరికిందా? నీ యిష్టం వచ్చినట్టు వేటాడుదువు గానీ లే, నిన్నిప్పుడే ఒక మెకంగా మార్చివేస్తా" అని చేయి ఎత్తబోతుంటే ఆయన పాదాలమీద పడిపోయి గట్టిగా కావలించి పట్టుకొని "క్షమించు స్వామి, ఇకమీదట ఏ జంతువునూ ఏమీ చెయ్యను" అని వలవల ఏడ్చాను. ముని కరుగలేదు. "పోనీ, నువ్వే ఒక లేడివయి జీవిస్తూ ఉండు కొంతకాలం. నీవు ఆ యొక్క జీవితం అనుభవమైతే ఆ జీవి విలువ అర్థం అవుతుంది" అని శపించాడు. కన్నీరు మున్నీరుగా ఏడ్చాను. ముని తిరుగుముఖం పెట్టాడు.




ఆ గువ్వకు స్వేచ్ఛ నిచ్చాను

నే నొక హరిణంగా మారిపోయ్యాను. కాని మానవత్వం ఇంకా నాలోన ఉండిపోయింది. భూమిమీద పడ్డ నా నీడను చూసుకొన్నాను. భోరున విలపించాను. నెమ్మదిగా నాచే విసిరి వేయబడి ఉన్న గొడ్డలిని సమీపించాను. చాలా దుఃఖించాను. దాన్ని విడిచి మా ఇంటి వైపుకి పరుగెత్తాను. ఇంటి ప్రాంగణంలో నన్ను చూశారంటే ఎవరివైనా సరే, కోసి వారి వేస్తారన్న సంగతి తెలుసును. అందుకే నే మా ఇంటికి అల్లంత దూరంలో ఉన్న ఒక చింత మ్రాను ప్రక్క నక్కి ఇంటి ఆవరణంతా చూస్తున్నాను. ఇంటిలో వాళ్ళందరూ చాలా హడావుడిగా ఉన్నట్లు కన్పించారు. బహుశః నే నింకా ఇంటికి తిరిగి రాలేదేమో అనేమో అనుకొన్నాను. చటుక్కున మా చిట్టోడు కన్పించాడు. వాడిని చేరదామన్న ట్లుగా రెండడుగులు వేశానో లేదో "లేడిరా, లేడి. పట్టాం రండి" అన్న కేకలు వినిపించాయి. నా రాక దేనివల్లో పసిగట్టేశారు. ఆఖరికి మావాళ్ళందర్నీ అవలోకించి ప్రాణ సంరక్షణార్థం శర వేగంతో ఈ అడవికి వచ్చేశాను బాగా సాయంకాలం అయ్యేసరికి. అప్పుడు అనిపించింది మొట్టమొదటిసారిగా నాకు, నరులు నరుల్లాగ బ్రతుకలేరేం అని, పరుల మేలు కోరలేరేం అనిన్నీ.

## 2

చీకటిపడింది. రాత్రి గాఢాంధకారంలో ఆ అడవిలో ఎలా గడపానో విశేషంగా వర్ణించ నవసరంలేదు. రాత్రిఅంతా పూర్తిగా నుంచునే ఉన్నాను. వివిధ రకాల అడవి జంతువుల విహారాలు, ఇంకా అనేక రకాల వింత ధ్వనులు నన్ను భీభత్సం చేశాయి. కంటికి కునుకు రాలేదు. పగవారికి కూడా నాలాటి పాట్లు కల్గకూడ దనిపించింది. ఎంత ప్రమాదకరం అయిన తప్పుచేసి ఉండక పోతే నాకీ శిక్ష పడుతుంది మునివల్లని? నా ప్రాణ రక్షణకోసం ఆ రాత్రి అంతా కళ్ళవళ్ళ పడిపోయ్యానే! అదే రోజున పగటివేళ నా కంటికి కనపడ్డ లేడిపిల్లను అంతం చెయ్య బోయాను కదా! భగవంతుడు మునిరూపంలో నాకు విధించిన ఈ శిక్ష సరిఅయింది కాదూ

ఎల్లాగో తెల్లవారింది. మానవుడుగా ఉన్నప్పుడు ముఖం కడుక్కోవటం అలవాటుగా దగ్గరలో ఉన్న ఏరు చేరాను. లేడిగా ఉన్న నాకు ముఖం కడుక్కోవటం అనేది ఏముంటుంది? రాత్రి అంతా నిరాహారంతో ఉన్నానేమో కడుపు నిండుగా నీళ్ళు త్రాగేశాను. అక్కడనుంచి పచ్చని తివాచీ పరచి ఉన్నట్లున్న పచ్చగడ్డి బీడులో పడి కడుపు పట్టినంత పచ్చిక మేశాను. ఒక పెద్ద మఱ్ఱిచెట్టు నీడను చేరి కునుకు వేశాను. నిద్రనుంచి లేచి వచ్చేసరికి సాయంకాలం అయిపోయింది.

కాలచక్రం గిర్రున తిరిగిపోతున్నకొద్దీ నా మృగ జీవితంలో కూడా కొన్ని సంఘటనలు జరిగాయి. ఆ సాయంకాలం నిద్రనుంచి లేచి లేవటంతోనే ఆ సమీపంలో పచ్చిక మేయటానికై వచ్చిన హరిణద్వయం నన్ను చూసి సమీపించాయి. నేను వాటిని అనుసరించాను. వాటి మందలో చేరాను. వాటిలో ఒకటి

నయిపోయాను. అయినా నాలో మానవత్వం ఇంకా అలాగునే ఉంది. దినాలు గడుస్తున్న కొద్దీ నాకు హరిణ భావ పంటపట్టింది. అడవిలోని ఆకూ అలం తినటం, తియ్యని నిర్మలమైన సెలయేటి నీళ్లు త్రాగటం సహచరులతో సరదాగా ఆడుకోవటం ఇవన్నీ దినకృత్యాలు అయిపోయాయి. నిజంనిర్మొగమాటంగా చెప్పవల సొస్తే మానవ జీవితంలోకన్నా ఈ మృగ జీవితంలోనే ఎక్కువహాయి, స్వేచ్ఛ, ఆనందం ఉన్నాయి. ఆ జీవితంలో ఉన్న కుటిలం, అశ, స్వార్థం ఈరొయిక్క జీవితంలో కన్పించ లేదు. వేటి శ్రమ అవి పడటం వాటి వాటి ఆహారాలు సేకరించుకోవటం వేటి పొదలు అవి శుభ్రపరుచుకోవటం, పులికి వంగి ఇత్యాది ఘాతుక మృగాలు తిరిగే జాడల్లో పడకుండా ఆత్మ సంరక్షణం చేసుకొంటూ బ్రతుకుతుండటం ఈ జీవితంలోని ముఖ్యాంశాలు. మొత్తానికి మానవ జీవితంలో దుర్లభమయిపోయిన ఆత్మ స్వాతంత్ర్యం ఈ జీవితంలో చేజిక్కింది. కొంత కాలం అయ్యాక నాకు ఒక హరిణాంగనతో పరిచయ మేర్పడింది. ఆమెను వదలి నేను, నన్ను వదలి ఆమె ఉండలేని స్థితికి వచ్చేశాం. ఎక్కడకు పోయినా మేం ఇద్దరం కలసి వెళ్ళటం, పచ్చిక మేయటం, విహరించి రావటం పరిపాటయిపోయింది. మేం ఇద్దరం ఒక్కటు అయిపోయాం. మా సంఘపు అనుమతిమీద మే మిద్దరం ఆలుమగలం అయిపోయాం కొంత కాలానికి.

నా భార్యయొక్క సత్సాంగత్యంవల్ల నేను చాలా సుఖపడ్డాను. కాని ఆ సుఖంకూడా ఎంతో కాలం ఉండలేదు. కాలం దొర్లిపోతూ ఉంది. నా భార్య నెల తప్పింది. నా ఆనందం అతిశయించింది. ఇక మా ఆనాడ సంగతి చెప్ప నవసరమే లేదు. రేపో మాపో మాతృ కాబోతున్నానన్న గర్వం ఆమె నల్లని కాటుక కళ్ళల్లో గోచరిస్తూంటే నాలోని సంతోషం గట్లు పొరలిపోతూ ఉండేది. ఆమె కోరిన ప్రతి కోరిక నెరవేరుస్తూ ఆమె గౌరవాదరాల్ని చూరగొంటూండేవాణ్ణి. ఆ మధుర స్మృతులు ఎంతని వర్ణించగలను!

కాలవాహిని తన పని తను చేసుకుపోతూ ఉంది. రోజులు దగ్గర పడ్తున్నాయి. నా భార్యకు ప్రసవ సమయం చాలా దగ్గరికి వచ్చేసింది. ఆమెను మా పర్ణశాలలోనే ఉంచేసి నే నొక్కణ్ణీపోయి ఆమెకు కూడా కావలసిన ఆహారపదార్థాలు సేకరించుకు వస్తుండేవాణ్ణి. ఇందుకు తను ఎంత అనురాగం చూపుతుండేదో చెప్పటానికి శక్యంకాదు ఇప్పుడు. ఇలాగే మరి కొంత కాలం గడచిపోయింది. పరిపూర్ణ గర్భవతియైన నా భార్య నేడో, రేపో ప్రసవించేటట్లుగా ఉంది ఒక రోజున.

“చాలా రోజులనుంచి బయట ఎక్కడికీ పోకుండా ఇంటి నే అంటి పెట్టుకొనుండటం చేత కొంచెంగా నరాలు పట్టులు గా ఉన్నాయి. అలాగు కొంతదూరం పోయి తిరిగి వచ్చేద్దాం సాయంకాలానికి, రండి” అని కోరింది.

“సరే” నని బయల్దేరాం ఇద్దరమున్నూ. కావలసినంత పచ్చిక మేశాం, కడుపులనిండా తియ్యని సెలయేటినీళ్లు త్రాగాం. అప్పటికి సూర్యుడు అస్తమించాడు. మా గుహకు తిరిగి వచ్చేస్తూంటే నా భార్యకు నొప్పులు ఆరంభం అయ్యాయి. నెమ్మదిగా నడిపించుకొంటూ వస్తున్నాను. ఇక నడవటానికి శక్తిలేక పోయింది. ఒక మర్రిచెట్టుక్రింద చేరిన తరువాత. అక్కడే ఆగిపోయ్యాం ఇద్దరమూను. నా భార్య ప్రసవ వేదన పడ్తూంటే నే నామెకు రక్షణగా గస్తీ తిరుగుతున్నాను నలుదిక్కులు చూస్తూ ఆమెను గర్భంలోంచి శిశువు శిరస్సు కన్పిస్తుందని ఉప్పొంగిపోయి ఎగిరి గంతు వేశాను. కాని ఈ సంతోషం ఆ క్షణంలోనే ఎగిరిపోయింది కూడాను. ఏమంటే అకస్మాత్తుగా నాకు ఒక తుపాకి గొట్టం కన్పించింది. మాకు కొంతదూరంలో రెండు చెట్లమానులు, మధ్యనుంచి అనించి మా వైపు గురిపెట్టబడిఉంది ఒక తుపాకి. ఇక ఒకటీ రెండు సెకనుల్లో మా ప్రాణాలు తోడేసెయ్యటానికి సిద్ధంగా ఉంది ఆ తుపాకి. ప్రమాదం గుర్తించిన నేను నా భార్య కింగారుపడకుండగా ఏమీ చెప్పలేదు. శిశోదయం గావిస్తున్న తల్లి అయినా సంరక్షింపబడాలని ఆమెకు అడ్డుగా, తుపాకి ఎదురుగా నుంచొన్నాను. నేనలా జరిగి నుంచోవటం ఆ తుపాకి ‘ధాం’ మ్మని ప్రేలటం వింటనే నా గుండెకాయ నానుండి తొలగిపోవటం అంతా ఒక రెప్పపాటులో జరిగిపోయింది. ‘అయ్యో’ అని దుఃఖిస్తూ వున్న నా భార్య గుండెను మరొక గుండు వెంటనే ప్రేల్చబడింది. తనుకూడా నేల కూలిపోయింది. గర్భంలోనుంచి రక్తసిక్తాలతో సగం బయటకు వచ్చివున్న శిశువు కూడా గిలగిల తన్నుకుంటూ గత ప్రాణి అయిపోయింది. తుపాకి ప్రేల్చినవాడి నుండి హర్ష ధ్వానాలు రేగాయి. సరదాగా ఈల వేసుకొంటూ షోకుగా తుపాకి నూపుకుంటూ మా కళేబరాల్ని చేరాడు. అప్పట్లో అతణ్ణి చూసి నా ఆత్మ చాలా అసహ్యించుకొంది. అంతకన్నా చేసే దేముంది? ఆ వేటకాడు కూడా నొక రింకొక డున్నాడు. మా మృత శరీరాలను చూచా రిద్దరూ. ఆడు లేడి ప్రసవ స్థితిలో ఉండగా కాల్చి వెయ్యబడటం మూలాన్ని పిల్లలేడి కూడ గర్భంలోనిది గర్భంలోనే చచ్చిపడి వుండటం ఆ వేట కాణ్ణి కరగించాయి. జరిగినదంతా ఊహించాడు. తన నొకరుతో “ఇలా చూడు. ఇది మగలేడి, ఇది ఆడు లేడి. ఇది ప్రసవం అవుతూ ఉంటే దీని కే యాపద కల్గకూడదని నా తుపాకికి అడ్డుగా నుంచొని బలి అయిపోయిందా మగలేడి.

పాపం! శిశువును సగం ప్రసవించి నిస్సహాయ స్థితిలో ఉండిపోయిన ఈ తల్లి లేడి మీద మరొక సారి ప్రేల్చి దీని ప్రాణం కూడా తోడేశాను. లోపల వుండిపోయిన చిన్ని లేడిపిల్ల కేం అర్థంగాక ప్రాణాలు విడిచేసింది. ఎంత మహా అపచారపు పని జరిగింది మనవల్ల ఈ వేళ! ఛీ! ఇక నుండి తుపాకి పట్టనే కూడదు. ఈ నిగ్రహ వేటకు యుక్తా యుక్తాలు తెలియవ్. అందుకే దీన్నికూడా ఒక దుర్వ్యసనం అంటారు మన పెద్దవాళ్లు. దాన్ని పెడచెవిని పెట్టి మనం ఇటువంటి కసాయి పనులు చేస్తాం. ఏమంటావ్” అన్నాడు.

“చిత్తం, అయ్యా చిత్తం. తమరు శలవిచ్చింది ముమ్మాటికీ నిజం, ఇళ్ళ కాడ మన ఆడోళ్ళకి ఇటువంటి ప్రసవాల సమయాల్లో ఏమేం ప్రమాదాలొస్తాయో అని ఎంతో కొటుమిటు లాడిపోతూ కుమిలి పోతుంటాం. కాని ఈ జంతువులు ఎవరికి ఏం చెప్పుకుంటాయ్ అయ్యా? నన్నడిగితే ఈ తుపాకుల్ని ఇటువంటి అమాయకపు జంతువులమీద కాకుండా నిలువెల్లా స్వార్థం కుటిలాలతో నిండిపోయిన క్రూరమృగాలమీద ఉపయోగిస్తే మంచిదంటానయ్యా” అని తనకు తోచింది చెప్పాడు అతగాడి నౌకరు.

ఆ యిద్దరూ కలసి దగ్గరలో వున్న ఒక వెదురు బొంగును విరుచుకొచ్చారు. దానిని సూటిగా మొన చెక్కి గొయ్యి త్రవ్వారు బాగా లోతుగా. అందులో తుపాకిని అట్ట అడుగున వుంచి దానిమీద మా ముగ్గురి శరీరాలు పేర్చారు. సమీపంలోని తంగేడు చెట్లనుంచి రాలిన పూలను మామీద జల్లి మట్టి కప్పేసి వెళ్ళిపోయా రిద్దరూ. అప్పుడు నా ఆత్మ చాలా సంతోషించింది, లోకంలో ఒక్కడయినా మా కుటుంబపు ఆహుతివల్ల సంస్కరింపబడినందుకు.

మాసాలు గడచిపోయాయి, ఋతువులు గడిచాయి, మరికొన్ని సంవత్సరాలు కూడా గడచిపోయ్యాయి. మా శరీరాలు ఆ సమాధిలో మట్టితో కలసిపోయ్యాయి. ఒకానొక వర్ష ఋతువులో కురిసిన వర్షానికి మట్టిలో కలసి పోయిన మా శరీరాలు మొలకెత్తాయి.

(మిగత 64 వ పేజీలో)

# చెట్టు చేసిన...

(20 వ పేజీ తరువాయి)

ఆ మొక్క ఎదిగి ముదిరి ఒక మహా బూరుగు వృక్షం అయింది. ఇదీ సంగతి. మొదట మానవుడిగా ఉన్నాను. తర్వాత మృగంగా మారాను. మృగంగా ఉంటూ మట్టిలో కలిసిపోయాను. మళ్ళీ మట్టిలోనుంచి పుట్టి పెరిగి ఒక మహావృక్షాన్నయ్యాను. నన్ను ఆశ్రయించి నామొక్క విచిత్ర శాఖోపశాఖలను చేరి అనేక పక్షులు నివసిస్తూ ఉంటాయి. నా నీడలో అనేక జంతువులు, మనుష్యులూ నిలిచి విశ్రాంతి తీసుకొంటూ ఉంటారు. జంతువులు నా నీడలో నుంచొన్నంతసేపూ నేను సంక్షోభించను గాని మానవులు ఎవరైనా వచ్చి నుంచుంటే మాత్రం గజగజ లాడిపోతూ ఉంటాను. ఏమంటే వీళ్ళు ఉన్నట్టుండి నన్నాశ్రయించి ఉన్న పక్షులను గాని జంతు సమూహాల్ని గాని హింసించి చంపి వేస్తుంటారు. ఈ విలాపానికి అర్థమేమిటో మరి! నీ మట్టుకు నువ్వు ఇక నిద్రపోయి లేవగానే బయలుదేరుతావు. వచ్చి రాగానే నిన్ను చూచి అప్పుడే నన్నాశ్రయించి నివసిస్తున్న పక్షి జంటలో ఒక దాన్ని తన వశం చేసుకొన్నావు. ఆ రెండవ దాని మనసు ఎంత కష్టంగా బాధపడుతుందో ఊహించలేని మానవుడివి నా బాధేమి... సరే! ఇదీ నా యొక్క వృత్తాంతం అంతా. నా ఆత్మ మానవరూపం దాల్చి నీకు ఇదంతా వినిపించింది. ఇక నీ యిష్టం" అని అదృశ్యమైపోయాడా ముసలి మనిషి.

నేను ఉలిక్కిపడి లేచాను. రెండు బయటికి వచ్చి ఆ మహావృక్షాన్ని చూశాను. కలలో కనిపించిన ముసలివాడు చెప్పిన కథంతా జ్ఞాపకానికి తెచ్చుకొన్నాను. రంగయ్యగారి దగ్గర తను తెచ్చుకొన్న గొడ్డలి తీసుకొని దానికి కట్టి నిస్సారంగా వదలేశాను. ఆ రోజున బయలుదేరలేదు. ఆ రోజునుంచి ఈ రోజుదాకా కూడా ఆ పని నేను మళ్ళీ చేయలేదు. ఆ వృత్తాంతం వినిపించాను. ఆ మానవ వృక్షం నా పాలిటి ఒక బోధి వృక్షం. అందుకే నాకు దాన్నంటే ఎంతో అభిమానం. ఆ ప్రాంతాలకు వెళ్ళినప్పుడల్లా నన్ను సంస్కరించిన ఆ మహావృక్షాన్ని దర్శించి మరీ తిరిగివస్తాను. ★

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press. Old Madras Club Compound "Clubhouse," Mount Road, Madras

# జీవన్మృతుడు

(31 వ పేజీ తరువాయి)

అబ్బా! చూడ్డానికెంత వికృతంగా వున్నాడు. ప్రేమ అతణ్ణి ఏ స్థితికి తెచ్చింది. పాపం! ఎప్పుడో అన్నం తిన్నట్టున్నాడు. ప్రక్కనున్న హోటలుకి తీసుకుపోయి కాఫీ యిప్పించి, సంగతి సందర్భాలు అడిగాను. సుబ్బారావు యిట్లా మొదలు పెట్టాడు. "నీకు చెప్పానుగదూ సరళ నన్నన్నిటికీ మించి ప్రేమించేదని. ఈ నిరాశా జీవితాని కన్నా సరళను తీసుకురావాలని నిశ్చయించుకొన్నాను. నేను రమ్మంటే ఆమె అందర్నీ వదలి వచ్చేస్తుందని నా నమ్మకం. అందువల్లే వాళ్ళ అత్తవారి ఊరికి ప్రయాణమయ్యాను. రైల్లో కూర్చున్నానే గాని, ధ్యాసంతా సరళ మీదే నూ. పాపం! నాకోసం తపించి ఎంత చిక్కిపోయిందో అనుకొన్నాను. ఈమాటు ఆమెను వెంటపెట్టుకొని రావాలనే బయలుదేరాను. ఆ వూళ్ళో సరళ— అత్తగారి యిల్లు కనుక్కోవటం ఏమంత కష్టమైందిగాదు. వాళ్ళు ఆ ప్రాంతంలో చాలా పేరున్నవాళ్ళు. రెండు మూడు రోజులు వాళ్ళ సన్నిధానంలో తిరిగాను. లోపలి కెళ్ళడానికి ధైర్యం చాలేదు. నాలుగో నాడు ఆ దారిన పోతున్న నన్ను మిద్దెమీద వున్న సరళ చూచి యింటికి తీసుకెళ్ళి నన్ను పలకరించింది. మాటా మాటా సరళ నన్ను ప్రేమించకపోతే అలా ఎందుకు పిలిచి వుండేది నీవే చెప్పు. పాపం! ఆమె పుట్టింటికి వచ్చి చాల రోజులైందట. అందువల్ల ఇప్పటివాళ్ళ క్షేమ సమాచారాలు, మన కాలేజీ సంగతులు అడిగి తెలుసుకొంది. ఆమె నాకు కాఫీ ఫలహారాలు యిచ్చి ఆదరించింది. ఇంట్లో వాళ్ళంతా నన్ను గౌరవంగానే చూశారు. కాని నా ప్రేమ సంగతి ఆమె ముందెవ ఎట్లా ఎత్తాలో అర్థంగాక తికమక పడ్డాను. ఇంతలో ఆమె భర్త వచ్చాడు. నన్ను అతనికి పరిచయం చేసింది. ఏమీ తోచక వస్తానని చెప్పి గడప దిగుతుండగా, "వీలుంటే ఎప్పుడైనా రాండి" అని ఆమె భర్త అన్నాడు. మళ్ళా ఆమెను కలుసుకోవాలనుకొన్నాను. మూడు రోజుల తరువాత వాళ్ళ యింటికి వెళ్ళి అడిగితే, వాళ్ళు బెంగుళూరు పోయారని చెప్పారు. ఇంక చేసేదిలేక తిరిగి వచ్చేశాను. నిజంగా ఆమె ఇంకా నన్ను ప్రేమిస్తున్నదిరా. పూర్వం కన్నా ఆమె కొంచెం లావైంది," అని వాడి కథ ముగించాడు.

వీడికింకా ఈపిచ్చి ముదిరిపోతోందేమోనని నాకు బెంగగా వుంది. ఆమె ప్రేమిస్తున్నదని చెప్పడానికి ఆస్కారమేమీ లేదు. కాలేజీ స్నేహితుడు గదా అని సరళ వీణ్ణి పిలిచి స్వంత వూరి సంగతులు అడిగి వుంటుంది. సరళ పైవు బంధువనుకొని యింట్లో వాళ్ళంతా ఆదరించి వుంటారు. ఇక వీడిమీద ప్రేమకు ఆస్కారం ఎక్కడది? నేనేం చేయగలనా అని ఆలోచించాను. ఏమీ తెలుపక "మళ్ళా కనబడరా: కాలేజీ కైంది"ని వెళ్ళిపోయాను.

సుబ్బా సుబ్బారావు మూడు నెలలవరకూ కనబడలేదు. సరళ స్మృతితో నలిగిపోయిందని కాలేజీలో అనుకొంటుండగా విన్నాను. అది నిజమే అయింది.

సుబ్బారావుకు మాత్రం అప్పుడే మతి చలించినట్టుంది. "నాకోసం ఆమె ఏడుస్తుంది, పలకరిస్తుంది; రాని రోజున వస్తోంది" అంటుంటాడు. ఇప్పుడు అందరూ అతణ్ణి పిచ్చివాడంటారు. చిరిగిన చొక్కా కట్టుకొని వూరంతా తిరుగుతుంటాడు. అతనికే గమ్యస్థానమంటూ లేదు. ఎవరైనా దయ తలచి కాఫీ యిప్పిస్తే వాళ్ళను పద్యాలతో యెత్తి, గద్యాలతో తప్పకొంటూ అటు నాలుగు తిట్లను ఇటు నాలుగు దీవెనలను వాగుతాడు. ఎప్పుడైనా మీరు ఆ వూరు వస్తే సుబ్బారావు మీకు కనపడతాడు. ★

